
# "నమస్తే నవనాథపురం" కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

నందిపేట్, జూలై6:– ఆర్మూర్ గడ్డ అభివృద్ధికి అడ్డా అని పీయూసీ ఛైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. "నమస్తే నవనాథపురం" కార్యక్రమంలో భాగంగా గురువారం జీవన్ రెడ్డి నందిపేట్ లో పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి నందిపేట్ మండల కేంద్రంలో పర్యటించిన జీవన్ రెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. స్థానిక ప్రజలు , వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, అన్ని సామాజిక వర్గాల ప్రతినిధులు, ముఖ్యంగా యువకులుపూలమాలలు, శాలువాలతో జీవన్ రెడ్డిని సన్మానించారు. జీవన్ రెడ్డి నందిపేట్ కలియ తిరుగుతూ ప్రజలను పలకరించారు. ప్రతీ ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ వారి మంచీ చెడుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. స్థానికంగా ప్రజలు తన దృష్టికి తెచ్చిన అనేక సమస్యలను ఆయన అక్కడిక్కడే పరిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వస్తే ఏమొస్తది అని అవహేళన చేసిన వారికి ఆర్మూర్ నియోజకవర్గ సమగ్రాభివృద్దే సమాధానమన్నారు.అభివృద్ధిని చూడండి. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సుదీర్ఘ కాలం పాలించిన కాంగ్రెస్, పదేళ్లుగా పాలిస్తున్న బీజేపీ ఒక్క రోజన్నా ప్రజలను పట్టించుకుందా?కాంగ్రెస్, బీజేపీ నేతలు సంక్రాంతి గంగిరెద్దులు. ఆ పగటి వేషగాళ్ల మాటలు నమ్మితే ఆగమవుతాం.

రాహుల్ గాంధీకి దమ్ముంటే నీ హామీలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయాలి. అని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు గ్రామాలకొస్తే ప్రజలు చెప్పులతో కొట్టాలన్నారు. ప్రగతి వెల్లివిరుస్తున్న ఆర్మూర్ నియోజక వర్గం అభివృద్ధి, సంక్షేమానికి అసలు సిసలైన అడ్రస్ గా మారిందన్నారు. బీఆర్ఎస్ అంటేనే బడుగులు, రైతుల సంక్షేమం అని ఆయన అభివర్ణించారు. కేసీఆర్ సకల జనుల ఆత్మబంధువు అని, ఆయన చేతికి ఎముక లేదని, ప్రతీ ఒక్కరికి సాయం చేయడం ఆయనకు దేవుడిచ్చిన వరమని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.ఇది నందిపేట్ కాదు నా బంధువుల పేట. నేను సకల కులాలు నచ్చిన, మెచ్చిన మీ బిడ్డను. మీ కోసం జీతగాడిలా పనిచేస్తున్నా.ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలే నా దేవుళ్ళు, దేవతలు. మీ చల్లని ఆశీస్సులతో మళ్లీ గెలుస్తా. మనసున్న మహారాజు కేసీఆర్.

ఆయన దేశ ప్రధాని కావాలి. బీఆర్ఎస్ దే హ్యాట్రిక్ విజయం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆశీస్సులు, మంత్రి ప్రశాంత్ రెడ్డి సహకారం, కవితక్క మంచి మనసు, మంత్రి కేటీఆర్ మార్గ దర్శకంతోనే ఇంత అభివృద్ధి జరిగింది. నేడు ప్రగతి పరిమళాలు విరజిమ్ముతున్న ఆర్మూర్ నియోజక వర్గాన్ని చూస్తే నాకు ఎనలేని గర్వంగా ఉంది అని జీవన్ రెడ్డి భావోద్రేకానికి గురయ్యారు. "నేను నందిపేట్ కు వచ్చే సమయంలో మార్గమధ్యంలో అశోక్, ప్రశాంత్, సాగర్,



ఎర్రోళ్ల పెద ముత్యం తదితర వికలాంగులు నన్ను కలిసి మీరు తిరగాలిసిన పనిలేదు.మన ప్రభుత్వం, మన కేసీఆర్, మీరు పనిచేయడం లేదన్న గాడిద ఎవడు?. మా తల్లి తండ్రుల కన్నా ఎక్కువగా మాకు అండగా నిలిచిన కేసీఆర్ ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మాది. మాకు రూ.4016 చొప్పున పెన్షన్లు ఇస్తున్న బీఆర్ఎస్ ను గెలిపించాలని ఆర్మూర్ నియోజకవర్గంలోని మొత్తం 5వేల మంది వికలాంగులం మాకుటుంబ సభ్యులతో కలిసి ప్రచారం చేస్తామని చెప్పింరు. ఇలా సంక్షేమ పథకాలు పొందుతున్న ప్రతీ ఒక్కరూ కేసీఆర్ మూడోసారి సీఎం కావాలని, నేను మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించాలని కోరుకుంటున్నారు అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్మూర్ వంద పడకల ఆసుపత్రిని సాధించుకున్నామని,

ఇక్కడ ఇప్పటికే 25వేలకు పైగా ఉచిత ప్రసవాలు జరిగి ఒక్కో తల్లికి 50వేల రూపాయల చొప్పున ఖర్చు తప్పిందని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వమే పౌష్టికాహారం అందిస్తున్నదని, మగ పిల్లగాడు పుడితే రూ.12వేలు, ఆడపిల్ల పుడితే రూ. 13వేల చొప్పున ఇస్తున్న ప్రభుత్వం తల్లీ,పిల్ల సంక్షేమం కోసం 14 రకాల వస్తువులతో కేసీఆర్ కిట్లు ఇస్తోందని ఆయన తెలిపారు. రూ.14 కోట్లు ఖర్చు చేసి నందిపేట్ లో 3126 ఇండ్లకు ఇంటింటికీ నల్లాల ద్వారా స్వచ్ఛమైన మంచినీళ్లు సరఫరా చేస్తున్నామన్నారు. నందిపేట్ లో రూ.3కోట్ల19 లక్షలు ఖర్చు చేసి 336 మంది ఆడపిల్లలకు కళ్యాణలక్ష్మి ద్వారా, ఒక కోటి 46 లక్షల రూపాయలు ఖర్చు చేసి 158 మందికి షాదీముబారక్ ద్వారా ఒక లక్షా వెయ్యి 116 రూపాయల చొప్పున ఇచ్చి ప్రభుత్వమే పెండ్లిండ్లు జరిపించిందన్నారు. నందిపేట్ లో 2539 మందికి రూ.2016 చొప్పున పెన్షన్లు వస్తున్నాయన్నారు. ఒక్క పెన్షన్ల రూపంలోనే ఇప్పటి వరకు ఒక్క నందిపేట్ కే రూ.50కోట్ల41 లక్షలు వచ్చాయన్నారు. ఈ పెన్షన్ల వల్ల కుటుంబ బంధాలు బలపడ్డాయని, అత్తా కోడళ్ల మధ్య సఖ్యత పెరిగిందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఇక్కడ

దూదేకుల, వడ్డెర , ఎరుకల, పద్మశాలి, మున్నూరు కాపు, గౌడ, మైనార్టీ, మాల,మాదిగ,వైశ్య, రజక, ఎస్ టీ, యాదవ, కుమ్మరి,మేరు, కురుమ తదితర సామాజిక వర్గాల వారికి ఫంక్షన్ హాళ్లతో పాటు మహిళా సంఘం భవనాలు నిర్మిస్తున్నామన్నారు. నిరుపేదలకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేస్తామని, సొంత స్థలం ఉన్న వారు ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.3లక్షల చొప్పున ఇస్తున్నామని, చేతి వృత్తులవారికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయమందిస్తున్నామని జీవన్ రెడ్డి వివరించారు. "వైకుంఠ దామాలు నిర్మించాం. బస్తీ,పల్లె దవాఖానాలొచ్చాయి. ఎకరానికి పది వేల చొప్పున 623 మంది రైతులకు రూ.5కోట్ల53 లక్షల రైతు బంధు పెట్టుబడి ఇస్తున్నాం. దళితులకు దళితబంధు వస్తోంది. ఏ కారణం చేతనైన రైతులు మరణిస్తే రైతుబీమా ద్వారా పది రోజుల్లోగా 5లక్షల రూపాయల చొప్పున బీమా సొమ్ము ఆ కుటుంబాలకు అందిస్తున్నాం. ఇక్కడ ఇప్పటికే తొమ్మిది మందికి 45లక్షల రూపాయల సొమ్మును రైతు బీమా పథకం కింద అందజేసి ఆ కుటుంబాలకు అండగా నిలిచాం.207 మహిళా సంఘాలకు ఈ రోజే 59 లక్షల41వేల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేశాం. ఒక కోటి 12 లక్షల రూపాయలు ఖర్చు చేసి 4 చెరువులు బాగు చేశాం. నందిపేట్ కు బైపాస్ రోడ్డు వేయించా. సెంట్రల్ లైటింగ్, ఇతర అభివృద్ధి పనుల కోసం రూ.12 కోట్ల 70 లక్షలు మంజూరు చేయించా. 24 గొర్రెల యూనిట్ల కోసం రూ.30లక్షలు ఇప్పించా. మనఊరు-మనబడి కింద నందిపేట్ లోని అన్ని పాఠశాలల అభివృద్ధికి ఒక కోటి 10లక్షల రూపాయలు వచ్చాయి. రూ.40 లక్షలు మంజూరు చేయించి 330 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేయించా, అని జీవన్ రెడ్డి వివరించారు. ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధి లో రాజీపడే ప్రసక్తేలేదని లేదు. అభివృద్ధి, సంక్షేమంలో జెట్ స్పీడ్ తో దూసుకెళుతా. పెండింగ్ పనులన్నీ అతిత్వరలో పూర్తి చేసేలా అధికారులకు బాధ్యతలు అప్పగించాం. మీకోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ ఆదరించండి. కేసీఆరే మూడోసారి ముఖ్యమంత్రి అవుతారు. మీకోసం జీతగాడిలా పనిచేస్తున్న నన్ను మూడో సారి కూడా గెలిపించండి అని అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నమస్తే నవనాథపురం కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, జడ్పీటీసీ ఎర్రం యమునా ముత్యం, సర్పంచు వాణి తిరుపతి, ఎంపీపీ సంతోష్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మచ్చర్ల సాగర్ ,నాయకులు చెక్ చెక్ ముత్యం, లింగం, ఉల్లి శ్రీనివాస్ గౌడ్, సుధాకర్ గౌడ్, బాల గంగాధర్, మచ్చర్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గొందిగూడెం రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభం



అశ్వాపురం, జులై 6. (వాయిస్ టుడే న్యూస్ ) భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రం నుండి గొందిగూడెం, మొండికుంట వరకు గల రోడ్డు చిన్న చినుకు పడితేనే చెరువును తలపించేలా ఉన్న రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తామని వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ

మండల కేంద్రం లోని మెయిన్ రోడ్డు నుండి గ్రామ పంచాయతీ కార్యాలయం, మల్లమ్మ సెంటర్, కాలవ బజార్ మీదుగా గొందిగూడెం వెళ్లే రోడ్డు పనులను పది రోజులలో మొదలు పెడతారని రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు తెలియజేశారని ఆయన అన్నారు. రోడ్డునకు సంబందించన టెండర్ పూర్తి అయిందని, కాంట్రాక్టర్ తో వైస్ ఎంపీపీ వీరభద్రం ఫోన్ లో మాట్లాడారు. మెయిన్ రోడ్డు నుండి ఊరి చివర వరకు సీసీ రోడ్డు, తదుపరి బిటి రోడ్డు వేస్తారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే రేగా కాంతారావు కృషితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం అవుతుందని, మండల వ్యాప్తంగా శర వేగంగా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అశ్వాపురం మెయిన్ రోడ్డు సైడ్ డ్రైనేజీ సెంట్రల్ లైటింగ్ పనులతో పాటు, అన్ని గ్రామాలలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, వంతెనలు, పలు రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అభివృద్ధి కి మారు పేరు రేగా కాంతారావు ని ఈ సందర్బంగా వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు గద్దల రామకృష్ణ, మైనారిటీ అధ్యక్షులు షేక్ నయీమ్, అశ్వాపురం గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి కిరణ్, రాయపూడి అశోక్, కాలవ విజయరాజు, రావుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులు డేకేర్ సెంటర్ ను వినియోగించుకోవాలి

### అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యాం ప్రసాద్ లాల్



కరీంనగర్ జూలై 06(వాయిస్ టుడే ) జిల్లాలో ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్ ను వయోవృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్ లాల్ తెలిపారు. గురువారం జెడ్పీ క్వార్టర్స్ లోని డే కేర్ సెంటర్ ను జిల్లా అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్ లాల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్యం నుంచి మొదలైన జీవన ప్రమాణం తిరిగి వృద్ధాప్యంతో బాల్యంలోకే తిరిగి వెలుతుందని, ఈ వృద్ధాప్యంలో ఉన్న వారిని కొంత చేదుడుగా నిలిచేలా ఏర్పాటు చేసిన వయోవృద్ధుల డే కేర్ కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి కల్పించిన సదుపాయాలు బాగున్నాయని, దీన్ని వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, రెడ్ క్రాస్ చైర్మెన్ కేశవ రెడ్డి, రెడ్ క్రాస్ ట్రెజరర్ శ్రీహరి రెడ్డి, స్టేట్ ఇసి మెంబర్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్దే చేయడమే ప్రధాన లక్ష్యం: మేయర్ సునీల్ రావు

కరీంనగర్ జూలై 06(వాయిస్ టుడే )ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించి, నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యంగా మా పాలకవర్గం పని చేస్తుందని మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. గురువారం నగరంలోని 38,57,10వ డివిజన్ లలో మేయర్ సునీల్ రావు, కమిషనర్ సేవా ఇస్లావత్ లు పర్యటించారు. సుమారు 47 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మొదటగా నగరంలోని 38వ డివిజన్ శ్రీహరి నగర్ లో స్థానిక కార్పోరేటర్ కచ్చు రవితో కలిసి నగరపాలక సంస్థకు చెందిన రూ.12లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రయినేజీ నిర్మాణం పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభం చేశారు. 57వ డివిజన్లో కార్పోరేటర్ బండ సుమ రమణ రెడ్డితో కలిసి నగరపాలక సంస్థకు చెందిన 11లక్షల నిధులతో ఎస్ డబ్లూజీ డ్రయినేజీ పైపులైన్ నిర్మాణం పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభం చేశారు.



## విభజన హామీలు అమలు చేయకుండా పర్యటించటం సిగ్గుచేటు

### –డీవైఎస్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్

కరీంనగర్ జూలై 06(వాయిస్ టుడే )తెలంగాణ రాష్ట్ర విభజన చట్టం హామీలను అమలుచేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని డీవైఎఫ్ఎస్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ లు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక రాష్ట్ర కార్యాలయంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణకు బయ్యారం ఉక్కు పరిశ్రమ, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మెడికల్ కాలేజీలు, ఐఐటీ, ఐఐఎం, ట్రిపుల్ ఐటీ, గిరిజన, మైనింగ్ యూనివర్సిటీలనూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తొమ్మిది ఏండ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ఇవ్వకుండా మోసం చేస్తుందని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం రాష్ట్రాల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చు పెట్టి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా యువతను మోసం చేసిందన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భవిష్యత్తులో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా విభజన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈనెల 8వ తేదీన తెలంగాణ రాష్ట్ర విభజన హామీలను అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బషీరుద్దీన్, తిరుపతి, జావెద్, జగన్, కార్తీక్, శివవర్మ, తిరుపతి నాయక్, క్రిష్ణ నాయక్, గడ్డం వెంకటేష్, నవీన్ లు పాల్గొన్నారు.

## కోల అన్నారెడ్డి కుమారుడి సంవత్సరీకానికి హాజరైన ప్రముఖులు

కరీంనగర్ జూలై 06(వాయిస్ టుడే )కరీంనగర్ శ్రీపురం కాలనీకి చెందిన ప్రముఖ ఇంజనీర్, అలయన్స్‌క్లబ్ బ్యాధ్యులు, రెడ్‌క్రాస్ సోసైటి కార్యవర్గసభ్యులు, రేకుర్తి కంటి ఆసుపత్రి నిర్వహణ కమిటి బాధ్యులు, లయన్స్‌క్లబ్ బాధ్యులు ఇంజనీర్ కోల అన్నారెడ్డి కుమారుడు అదిత్యరెడ్డి గత సంవత్సరం కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపి జిల్లా కంబడకోనే జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన సంవత్సరీకాన్ని గురువారం పెద్దపల్లి బైపాస్‌రోడ్‌లోని శివశాంతి శిల్పకళా గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, గంగుల కమలాకర్ సతీమణి, మాజీ ఎమ్మేల్సీ టి. సంతోష్ కుమార్, బిరుదు రాజమల్లు, కొండూరి సత్యనారాయణ గౌడ్, వుచ్చిడి మెహన్‌రెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మెన్ కర్ర రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మినర్సింహారావు, టీపీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, నాయకులు జోగినపల్లి రవీంర్ రావు, బొమ్మ శ్రీరాంచక్రవర్తి, కరీంనగర్ డెయిరీ చైర్మెన్ చల్మెడ రాజేశ్వర్‌రావు, మాజీ డిప్యూటి మేయర్ గుగ్గిల్లపు రమేష్, కార్పోరేటర్లు కోల మాలతి ప్రశాంత్, వంగల శ్రీదేవి పవన్‌కుమార్, గుగ్గిళ్ల జయశ్రీ, ఎసిపీ తుల శ్రీనివాస్ రావు, సిఐ ధామెధర్‌ర రావు, ప్రముఖ డాక్టర్లు సూర్యనారాయణరెడ్డి, శ్రీనివాస్, దారం రఘురాం, తంగెడ మురళీధర్‌రావు, రెడ్‌క్రాస్ సోసైటి బాధ్యులు పి. కేశవరెడ్డి, ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, పి.శ్రీహరిరెడ్డి, బోడ సుధాకర్, గ్రానేడ్ పరిశ్రమ యాజమానులు వేణుగోపాల్ కర్వా, భగవాన్ దాస్ కర్వా, సుధాకర్‌తోపాటు వివిధ పార్టీల నాయకులు, ఇంజనీర్లు, డాక్టర్లు, న్యాయవాదులు, వివిధ వర్గాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గోని ఆదిత్య చిత్ర పటానికి పూలమాలు సమర్పించి నివాళ్ళర్పించి అన్నారెడ్డికి, ఆయన కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలిపారు.



## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మురళీమోహన్

భువనగిరి,జూలై 6 (వాయిస్ టుడే ప్రతినిధి) :– సంఘటిత, అసంఘటిత రంగంలోని కార్మికులకులందరూ న్యాయపరమైన సలహాలు సూచనలు కొరకు న్యాయ సేవాధికార సంస్థ ను సంప్రదించాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే. మురళీ మోహన్ పిలుపునిచ్చారు. భువనగిరి కి చెందిన భవన నిర్మాణ కార్మికురాలు గుణమైన లక్ష్మి లేబర్ కార్డు కొరకు మీ సేవ లో దరఖాస్తు చేసుకున్నా, వివిధ కారణాల వల్ల లేబర్ కార్డు రాకపోవడంతో, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్ కృషి చేసి తెచ్చిన లేబర్ కార్డును భవన నిర్మాణ కార్మికురాలు గుణమైన లక్ష్మి కి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత రంగంలోని కార్మికులకులందరూ జిల్లా కలెక్టరేట్ లోని కార్మికశాఖ కార్యాలయంలో సంప్రదించి, తప్పనిసరిగా లేబర్ కార్డు పొందాలని ఆయన కోరారు. లేబర్ కార్డు ద్వారా లభించే అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్, భవన్ నిర్మాణ కార్మికురాలు లక్ష్మీ పాల్గొన్నారు.

## సొంత గ్రామానికి నిస్వార్థంగా సేవ చేస్తున్న మౌనిక చక్రధర్

### మౌనికను అభినందిస్తున్న మండల ప్రజలు...

### పేదవారికి ఆర్థిక సహాయం చెస్తూ మనోధైర్యాన్ని కల్పిస్తున్న మౌనిక దంపతులు



చిగురుమామిడి (వాయిస్ టుడే): స్వంత గ్రామాన్ని విడిచి బ్రతకడానికి వెళ్లి ఎక్కడో దూరంగా ఉన్నప్పటికీ గ్రామంలోని పేద ప్రజలకు చేతనైనంత సహాయం చేస్తూ మానవత్వం చాటుకుంటున్నారు కొంకట మౌనిక చక్రధర్.కమ్యూనికేషన్ వ్యవస్థ పెరిగి ప్రపంచమే కుగ్రామంగా మారిన తరుణంలో ఎవరి పనిలో వారు బిజీ బిజీగా గడుపుతున్న క్రమంలో మౌనిక చక్రధర్ లు తమకు తోచిన విధంగా సాయం చేస్తూ మండల ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మహిళా చుక్క ఎల్లమ్మ ఇంటి నిర్మాణం కోసం తెలంగాణ తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ మౌనిక చక్రధర్ 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు.ఇంటి తలుపులు,కిటికీలు, రేకుల రాడ్లు, ఒక ట్రీప్పు ఇసుక,సుతారి ఖర్చులకు ఆర్థికంగా సహకరించారు.ఇదే కాకుండా ఇదివరకే గ్రామంలో పలువురు పేదవారికి మౌనిక చక్రధర్ సహాయంతోపాటు గ్రామంలో స్ట్రీట్ లైట్స్, ప్రభుత్వ పాఠశాలకు,సిసి కెమెరాలకు విరాళం అందజేశారు.మౌనిక చక్రధర్ లు చేస్తున్న సేవను గ్రామ,మండల ప్రజలు అభినందిస్తున్నారు.ఎక్కడో స్థిరపడిన సొంత గ్రామంలో తమ తోటి వారికి సహాయం చేస్తున్న వీరు సేవలను కొనియాడుతున్నారు.వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరికొందరు గ్రామంలో పేదవారికి సహాయం చేయడానికి ముందుకు వస్తున్నారు.ఎవరైనా,ఎక్కడైనా ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తానంటున్నారు మౌనిక చక్రధర్.



## హిట్ ట్రక్ పిట్నెస్ జిమ్ ప్రారంభించిన కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్

బోడుప్పల్, జులై 07( వాయిస్ టుడే ): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాధిక నగర్ కాలని మెన్ రోడ్ లో నూతనగా ఏర్పాటు చేసిన హిట్ ఫిట్నెస్ జిమ్ సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసినా స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ వారు మాట్లాడుతూ వ్యాయామం అనేది ప్రతీ ఒక్కరికి అవసరం, ప్రజలు శారీరక కఠోర శ్రమ, జీవనానికి ఎంతో అవసరం అని ప్రతి రోజు వ్యాయామం చేస్తే ఆరోగ్యాంగా ఉండవచ్చని అన్నారు .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తనయుడు బింగి యోగేష్ యాదవ్, జిమ్ యాజమాన్యం, యువకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె.

అశ్వాపురం,జూలై 06.( వాయిస్ టుడే న్యూస్ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం మండలంలోని 24 గ్రామ పంచాయతీల కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. సమ్మెకు మద్దతుగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి సంఘీభావం తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, కనీస వేతనం జీఓ 60 ప్రకారం వేతనాలు చెల్లిం చాలని, అర్హత కల్గిన సిబ్బందికి పదోన్నతి కల్పించాలని తదితర 17 రకాల డిమాండ్లతో సమ్మె లో పాల్గొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో చిలక రామచంద్రయ్య, నల్లగట్ల వెంకన్న, గద్దల శివ , రమేష్, ప్రశాంత్, నాగరాజు, పెంటయ్య, రాజవేణి, రోహిణి, మల్లేశ్వరి, సరోజనమ్మ, యాకయ్య, శ్రీను, జిలంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మల్లారపు బాబు కుటుంబానికి బియ్యము నిత్యవసర సరుకుల వితరణ

### లయన్స్ క్లబ్ గంభీరావుపేట ఆధ్వర్యంలో సహాయం

### ఆర్థిక సహాయం చేసిన యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 06 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నాగంపేట గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు మల్లారపు బాబు కొద్దిరోజుల క్రితం మరణించాడు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు గ్రామానికి చెందిన యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు. లయన్ పాలోజీ నారాయణ పెళ్లిరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులను కలిసి ఇరువై ఐదు కేజీల బియ్యము నిత్యవసర సరుకులు వితరణ చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ గంభీరావుపేట అధ్యక్షులు లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి కోశాధికారి చేపూరి కిషన్, లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి గొల్లపల్లి నాగరాజు దోమకొండ ఎల్లం నర్రా మహేష్ రెడ్డి తెలిపారు. యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు విఘ్నేష్ గౌడ్, మహేష్,భాను రెడ్డి, శ్రీశైలం తదితరులు ఆర్థిక సహాయం చేశారు.